క్లుప్తంగా

ఘనంగా గ్రామోత్సవం

రైల్వేకోడూరు అర్బన్ : అయోధ్య రామాలయం నుంచి వచ్చిన రాములవారి అక్షింతలను శనివారం మండలంలోని మాధవరంపోడు గ్రామంలో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామమంతా పంపిణీ చేశారు. రాముడు పరిపాలించిన అయోధ్యలో రామాలయం నిర్మించడం మన సంస్కృతికి నిదర్శనమన్నారు. ఎం.రమణయ్య, ప్రభాకర్ రెడ్డి, నరసింహులు, వెంకటరెడ్డి, రామరాజు, నాగేంద్రరాజు, చంద్రశేఖర్, మునిచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి భూమిపూజ

గాలివీడు : మండల పరిధిలోని నక్కలవాండ్ల పల్లె సమీపంలో శ్రీ మల్లేశ్వర స్వామి దేవ స్థానం నిర్మాణానికి డీటీపీ జిల్లా సుదర్శన్‌రెడ్డి దంపతులు, కాల్వపల్లె వంశస్థులు శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి రూ.10లక్షలు నిధులను మంజూరు చేయించిన రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. డీటీపీ సుదర్శన్‌రెడ్డి , ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ, సర్పంచ్ ఉమాపతిరెడ్డి, కాల్వపల్లె వంశస్థులు పాల్గొన్నారు.

సుందరీకరణకు ప్రాధాన్యం



మొక్క నాటి నీరుపోస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్ సుందరీకరణలో భాగంగా పచ్చదనం ఉండేలా ఏపీఎండీసీ నిధులతో అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు శనివారం తెలిపారు. సుందరీకరణలో భాగంగా ఆయన వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు నాణ్యవంతంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రాజు, జనార్దన్ రాజు, సిహెచ్ రమేష్, రత్తయ్య, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ చక్రేనాయక్ సేవలు ఆదర్శం

గాలివీడు : ఎంఈఓ చక్రేనాయక్ సేవలు ఆదర్శమని డీటీపీ జిల్లా సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్‌కే కల్యాణ మండపంలో జరిగిన ఎంఈఓ బదిలీ కార్యక్రమంలో మాట్లాడుతూ 'నాడు నేడు' కింద మొదటి, రెండవ విడతలో పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులను పూర్తి చేశారని గుర్తు చేశారు. వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎంఈఓ చక్రేనాయక్‌ను ఉపాధ్యాయులు, మండల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పంటలో పొటాష్ లోపం

సిద్దవటం: పసుపు పంటలో పొటాష్ లోపం ఉన్నట్లు గుర్తించామని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు మర్రి నాగరాజు తెలిపారు. సిద్దవటం మండలంలోని కొమ్మనాయునిపల్లె గ్రామంలో శనివారం పసుపు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి పసుపు పంటలో పొటాష్ లోపాన్ని గుర్తించామని, పంటకు ఎకరాకు 30 కిలోల పొటాష్ ఎరువులను తక్షణమే వాడాలన్నారు. దీని వల్ల పసుపు నాణ్యత పెరుగుతుందన్నారు.

నేడు సంజీవరాయస్వామి పొంగళ్లు

పుల్లంపేట: పుల్లంపేట మండలం, తిప్పాయిపల్లి గ్రామంలో ప్రతి ఏడాది సంక్రాంతికి ముందు వచ్చే ఆదివారం సంజీవరాయస్వామికి పొంగళ్లు నిర్వహించడం ఆనవాయితీ. సుదూ ర ప్రాంతాలలో ఉన్నవారు సైతం తమ గ్రామానికి విచ్చేసి స్వామివారికి పొంగళ్లు సమర్పించుకుంటారు. ఇక్కడ పొంగళ్లు సమర్పించేది మగవాళ్లే కావడం విశేషం. ఆడవారికి అనుమతి లేదు. తమ పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

సామాజిక సేవలో పాల్గొనాలి



ఓబులవారిపల్లె : యువత సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఎన్ఎస్ఎస్ వైవీ యూ యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం అయ్యలరాజుపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును ఆయన పరిశీలించారు. చిన్నఓరంపాడు జూనియర్ కళాశాల విద్యార్థులు స్పెషల్ క్యాంపులో భాగంగా గ్రామంలో మొక్కలను నాటారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రశేఖర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్, కలెక్టర్



సమావేశానికి హాజరైన లబ్ధిదారులు

- రూ.3వేలకు పెన్షన్‌ను పెంచి మాట నిలబెట్టుకున్న సీఎం జగన్
- నూతన పెన్షన్‌ల పంపిణీలో ఎమ్మెల్యే, శాసనమండలి డిప్యూటీ చైర్మన్

రాయచోటి అర్బన్ : పెన్షన్‌ల కోసం అత్యధికంగా వ్యయం చేస్తోంది జగనన్న ప్రభుత్వమేనని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పెన్షన్‌ల పెంపు, నూతన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం, కలెక్టర్ గిరీషా పీఎస్, మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషాతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకరు చనిపోతే తప్ప మరొకరికి పెన్షన్ మంజూరయ్యేది కాదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటినుంచిసంవత్సరానికి రూ. 250లు పెంచుతూ నేటికి రూ. 3వేలు చొప్పున అందిస్తూ మాటను నిలుపుకున్నారన్నారు. జగన్ పాలనలో సచివాలయం, వలంటీర్ వ్యవస్థలు, అమ్మ ఒడి, డ్వాక్రా రుణమాఫీ, చేయూత, రైతు భరోసా, తదితర పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజల ఖాతాల్లో సొమ్మును జమచేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతు నివ్వాలన్న వ్యక్తి సీఎం జగన్ అని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చెందిన పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా చేయడమే తమ ధ్యేయమన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం మాట్లాడుతూ సీఎం జగనన్న కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందచేస్తున్నారన్నారు. 15రోజుల ముందే సంక్రాంతి పండుగ వచ్చిందనట్లుగా రాష్ట్రవ్యాప్తంగా అంగరంగవైభవంగా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. కలెక్టర్ గిరీషా పీఎస్ మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అర్హులందరికీ నెలకు రూ.3వేలు పెన్షన్‌లు ఇస్తూ అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చూడడం జరుగుతోందన్నారు. అవ్వ, తాతలు అన్నింటికీ కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా పెన్షన్ డబ్బుల ద్వారా కొన్ని అవసరాలు తీరుతున్నాయన్నారు. మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఆర్‌ఐ మల్లికార్జున, వైఎస్ఆర్‌సీపీ నేతలు నరసింహారెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, రియాజ్, ఆసిఫ్‌అలీఖాన్, జాకీర్, రౌనఖ్, గౌస్‌ఖాన్, సలీం, సాదక్‌అలీ, షబ్బీర్, ఎస్పీఎస్ రిజ్వాన్, గువ్వల లక్ష్మిదేవి, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

99శాతం హామీలు అమలు

రాయచోటి టౌన్ : ఇచ్చిన హామీలలో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని అన్నమయ్యజిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో మల్‌రెడ్డి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, విశ్వనాథనాయుడు, రామ్మోహన్, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, తిరుపాల్ నాయుడు, దివాన్, నాగేశ్వరావు, నరసింహారెడ్డి, శంకరయ్య, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

10 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

ఇన్‌చార్జి ఎంపీడీఓ పులిరామ్ సింగ్



క్రీడా పోటీల షెడ్యూల్ మ్యాప్ డిప్ తీస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ పులిరామ్‌సింగ్

సిద్దవటం : ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 10న నుంచి నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ బి.పులిరామ్‌సింగ్ తెలిపారు. సిద్దవటంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిద్దవటం గ్రామ శివారులోని ఈద్గా వద్ద నున్న మైదానంలో మహిళలకు, పురుషులకు క్రికెట్, కబడీ, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు. సిద్దవటంలోని గురుకుల పాఠశాల మైదానంలో వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు పంపుతామన్నారు. అక్కడి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. అనంతరం ఆయన 10 గ్రామ సచివాలయాల పరిధిలోని క్రీడాకారులు ఎవరు ఎవరితో ఆడాలనే దానిపై ఫిజికల్ డైరెక్టర్‌ల సమక్షంలో పురుషుల క్రికెట్ పోటీలకు సంబంధించి డిప్ తీశారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట హైస్కూల్ ఫిజికల్ డెరెక్టర్ రామచంద్ర, టక్కోలి హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సురేంద్రనాథ్, 11వ బెటాలియన్ హైస్కూల్ ఫిజికల్ డెరెక్టర్ సిరాజుల్లా, మాధవరం -1లోని జీవీఎస్ ఓరియంటల్ హైస్కూల్ పీఈటీ వెంకటసుబ్బయ్య, పార్వతీపురం ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్ పీఈటీ సుధాకర్ పాల్గొన్నారు.

ఆటలో క్రీడా స్ఫూర్తి అవసరం



క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య

లక్కిరెడ్డిపల్లి: గ్రామస్థాయిలో యువత అత్యుత్తమైన క్రీడా నైపుణ్యాలతో పాటు, ఆటలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అంబాబత్తిన రెడ్డయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని బి.ఎర్రగుడిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు మండలస్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలలో నగదు బహుమతులను ప్రదానం చేసి వారిలోని క్రీడా ప్రతిభను వెలికితీస్తున్నారన్నారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు. కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ సర్పంచ్ రామచంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, వైఎస్సార్ సిపి నాయకులు చాన్ బాష, గోపాల్ నాయుడు, మల్ రెడ్డి, శివ మల్లప్ప నాయుడు, శంకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, రవిరెడ్డి, సురేంద్ర, కార్తీక్, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఏపీజీబీ ప్రగతి కుబేర్‌పై ప్రచారం



ఖాతాదారులకు డిపాజిట్లపై అవగాహన కల్పిస్తున్న జనరల్ మేనేజర్ సంజీవప్ప కుమార్ బేగర్

నందలూరు (రాజంపేట) : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రగతి కుబేర్ (444 రోజులు) కార్యక్రమంపై శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏపీజీబీ జనరల్ మేనేజర్ సంజీవప్ప కుమార్ బేగర్, సీనియర్ మేనేజర్ (ఆర్‌ఓ) భాస్కర్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ అరుణ్ ఖాతాదారులను కలుసుకొని ప్రత్యేక డిపాజిట్ పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా నందలూరు, నాగిరెడ్డిపల్లి, టంగుటూరు, లేబాక, పొత్తపి, నీలిపల్లి, పాటూరు తదితర మారుమూల గ్రామాలకు వెళ్లి బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులను కలుసుకొని అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. గ్రామీణ ప్రజలకు బ్యాంక్ అందజేస్తున్న డిజిటల్ ఉత్పత్తులు, సేవలు, మహిళలకు లోన్‌ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల, హాస్టళ్ల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జి కె.లత

పుల్లంపేట : మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, ప్రభుత్వ బాలికల వసతి గృహం, బీపీ శేషయ్య సంస్కృత పాఠశాలలను శనివారం నందలూరు సివిల్ జడ్జి కె.లత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వంట గదులను, పరిసరాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలని ఉపాధ్యాయులకు, వంట ఏజెన్సీలకు సూచించారు. ప్రస్తుతం చలికాలం కావడంతో విద్యార్థులకు తప్పనిసరిగా దుప్పట్లు అందించాలన్నారు. పుల్లంపేట ఎస్‌ఐ రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా శ్రీరామ అక్షింతలు పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

రామాపురం : అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీలో శనివారం ఇంటింటికి పంపిణీ చేసినట్లు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అంజనారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు. రామాలయం ప్రారంభం కానున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని ప్రతి ఇంటింటికి అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా బజరంగళ రెడ్డి వీరారెడ్డి, కార్యదర్శి ధర్మయ్య, దామోదర్‌నాయుడు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

రాజంపేట రూరల్ : తమ వేతనాలను వెంటనే చెల్లించాలని డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఇంజనీర్‌లు, ఉద్యోగులు, కార్మికులు నిరసన తెలియజేశారు. స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు. నెల వేతనం మీద జీవనం సాగించే తమకు వేతనం అందక పోవడంతో పలు సమస్యలను ఎదుర్కోవలసి వస్తోందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో 327 నాయకులు సత్యనారాయణ శర్మ, యుఈఈయు నాయకులు యు శ్రీహరి, ఉమాపతి(ఏఈ), సబ్ ఇంజనీర్‌లు ఈశ్వరరెడ్డి, శివ ప్రసాద్, హుస్సేన్, ఉద్యోగులు శ్రీధర్‌రాజు, రూపేష్, సుధాకర్, శివప్రసాద్, సుబ్బారెడ్డి, యుఈ సీడబ్ల్యుయు నాయకులు పీ బాలకృష్ణ, మహిళా ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాయచోటి అర్బన్ : రాయచోటి మున్సిపాలిటీ పారిశుధ్య విభాగంలో విధులను నిర్వర్తిస్తూ మరణించిన ఇద్దరు కార్మిక కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం, కలెక్టర్ గిరీషా పీఎస్ ఆర్థికసాయం అందచేశారు. ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఆర్థికసాయాన్ని చెక్కుల రూపంలో అందించారు. మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కమిషనర్ గంగాప్రసాద్, ఆర్‌ఐ మల్లికార్జునతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా నరసింహులు

రైల్వేకోడూరు అర్బన్ : రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంఘం రైల్వేకోడూరు మండలశాఖ అధ్యక్షుడిగా ఎం.నరసింహులు, కార్యదర్శిగా బాలగంగాధర్ ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం శనివారం తెలిపారు. బి సుబ్బరాయుడు, నరసరామిరెడ్డి, విక్రమ్ వర్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

8న ఎస్ఈ ఆఫీసు ఎదుట ధర్నా

రాయచోటి అర్బన్ : విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఐటీయూ అనుబంధ యూఈసీడబ్ల్యుయూయూ డిస్కమ్ అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. యుఈఈయు ప్రధాన కార్యదర్శి ఎ.వి.రమణ, యుఈసిడబ్ల్యుయు డివిజన్ అధ్యక్షుడు నగేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

రాయచోటి: పదో తరగతి విద్యార్థులు శిక్షణ ప్రేరణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. రాయచోటి పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో శనివారం పదో తరగతి విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు ప్రారంభించారు. హాస్టల్ వార్డెన్‌లు మాధవి, లత, లావణ్య కుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

చంద్రబాబువి నీచ రాజకీయాలు

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొవడానికి నారా చంద్రబాబు నాయుడు నీచ రాజకీయాలను చేస్తున్నాని జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. ఎన్ని పార్టీలతో ఎంతమంది కలిసి వచ్చినా వైఎస్సార్‌సీపీ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరణ

రాయచోటి అర్బన్ : ఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ఎస్‌వైఎఫ్ పోరాటాల గురించి తెలుసుకుని అభినందించారు. డీఈఓ కార్యాలయం ఏడీ ప్రసాద్‌బాబు, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్రకార్యదర్శి కన్నెలూరు శంకర్, రాష్ట్రనేత నాగేంద్రబాబు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

సంబేపల్లె: మండల పరిధిలోని నారాయణరెడ్డిపల్లి పంచాయతీలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నారాయణరెడ్డిపల్లి గ్రామం, కొండావాండ్లపల్లెలో ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు.

బీఫార్మసీలో బంగారు పతకం



గవర్నర్ నుంచి బంగారు పతకం అందుకుంటున్న వడ్డే విశాలాక్షి

అనంతపురం: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం- జేఎన్‌టీయూ(ఏ) 13వ స్నాతకోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన వేడుకలో యూనివర్సిటీ చాన్సలర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఇందులో అన్నమాచార్య కళాశాల విద్యార్థిని వడ్డే విశాలాక్షి (బీ ఫార్మసీ) గవర్నర్ చేతులమీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

అవ్వాతాతల ఆనందమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

చిట్వేలి : రాష్ట్రంలో అవ్వా, తాతలు ఆనందంగా ఉండాలన్నదే లక్ష్యంగా సీఎం జగనన్న పింఛన్ల మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచి ఇస్తున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పింఛన్ల పెంపు, కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేలి మండలంలో ప్రతినెలా 6వేల మందికి పింఛన్ల కింద రూ. 2 కోట్లు నగదును పంపిణీ చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజక పాలన జగనన్న సాగిస్తున్నారని, ప్రజలు జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి జగనన్నను అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కొరముట్ల కోరారు. ఎల్‌వీ మోహన్ రెడ్డి, ఎంపీపీ చంద్ర, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి లింగం లక్ష్మీకర్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, శివారెడ్డి, కనకరాజు, నాగేశ్వర, పోతయ్య, సుబ్బరాయుడు, సుధాకర్, తహశీల్దార్ శిరీషా, ఎంపీడీఓ శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయోధ్య శోభా యాత్ర



యాత్రకు సంఘీభావం తెలుపుతున్న నందలూరు మండల ఎంపీపీ విజయభాస్కరరెడ్డి తదితరులు

ఒంటిమిట్ట : అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం కానున్న నేపథ్యంలో నందలూరు మండలం నుంచి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వరకు హిందు జన జాగృతి సమితీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో శోభా యాత్ర నిర్వహించారు. శోభా యాత్ర ప్రారంభం అయిన మొదటిలోనే నందలూరులో కులమతాలకు అతీతంగా జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండలం జేసీఎస్ కన్వీనర్ ఖలీమ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులందరు కలిసి ఘనంగా సంఘీభావం తెలిపారు. అక్కడి నుంచి ఘనంగా సాగిన ఈ యాత్రకు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయానికి చేరుకోగానే నందలూరు మండల ఎంపీపీ మేడా విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి వారికి ఘనంగా స్వాగతం పలికి, సంఘీభావం తెలిపారు. అనంతరం ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందు జన జాగృతి సమితీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, హిమగిరినాథ్, విశ్వనాథ్, మల్లెల విజయుడు, నరసింహ శెట్టి, ఎం. వేణుగోపాల్‌రెడ్డి, నందలూరు మండల ప్రజలు పాల్గొన్నారు.

మన దేశ సంస్కృతి చాలా గొప్పది



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో, మాజీ ఎంపీపీ, డీఎస్పీ

రాయచోటి టౌన్ : మన దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం పురుషోత్తం అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం ట్రస్ట్ డైరెక్టర్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో బాలికోన్నత పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులకు, ముగ్గుల, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. శనివారం గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయనతో పాటు డీఎస్పీ మహబూబ్‌బాషా, మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, మానవత చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి , డీఎస్పీ మాట్లాడారు. ఈ ముగ్గుల పోటీలను న్యాయనిర్ణేతగా అరమాటి లత పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట సంక్రాంతి శోభిల్లాలి



దుస్తులు పంపిణీ చేస్తున్న శరత్‌కుమార్‌రాజు

రాజంపేట రూరల్ : ప్రతి ఇంటిలోను సంక్రాంతి శోభిల్లాలని దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్-302 ఏరియా వైస్ ప్రెసిడెంటు కొండూరు శరత్‌కుమార్‌రాజు తెలియజేశారు. మండల పరిధిలోని యల్లాగడ్డలో గల శాన్వి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో శనివారం శాన్వి వాకర్స్ క్లబ్ తరపున దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా పేదలకు తమ వంతు సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలియజేశారు. శాన్వి వాకర్స్ క్లబ్ ప్రెసిడెంటు కొండూరు భరత్‌కుమార్‌రాజు, సెక్రటరీ కొండూరు విశ్వనాథరాజు, రాజంపేట వాకర్స్ క్లబ్ ప్రెసిడెంటు సుబ్బరామరాజు, శాన్వి వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.